విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 16, ఏప్రిల్ 2024

అభివృద్ధి చేసి నిరూపిస్తా.. ఆదరించండి..

- శింగనమల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ మంత్రి, శైలజనాథ్

విశాలాంధ్ర-శింగనమల : ఇండియా కూటమి శింగనమల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను మరోసారి ఆదరించి గెలిపించండి.. అభివృద్ధి ఏమిటో చూపిస్తానని సాకే శైలజనాథ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్, సిపిఐ, సీపీఎం, పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా బరిలో దిగానని సాకే శైలజనాథ్ అన్నారు. బిజెపి ప్రభుత్వం గతంలో ఏపీకి తీరని నష్టం చేసిందని, ప్రత్యేక హెూదా, రైల్వే జోన్, ఇండస్ట్రియల్ కారిడార్, కడప స్టీల్ ప్లాంట్, ఇవన్నీ అమలు చేస్తానని బూటకపు వాగ్దానాలు చెప్పి ఆంధ్ర రాష్ట్రాన్ని మోసం చేసింది అన్నారు, నన్ను మరోసారి గెలిపిస్తే ఇండస్ట్రియల్ కారిడార్ తెచ్చి నియోజకవర్గంలో నిరుద్యోగాన్ని నిరూపమాపుతానన్నారు, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యానికి పెద్దపీట వేసిందన్నారు, ప్రస్తుత పరిస్థితుల్లో వరుణుడు కరుణించక పోయిన వర్షాలు కురవలేదు కానీ, రాజకీయ రాళ్ల వర్షం అధికమైందన్నారు. శింగనమల నియోజకవర్గంలో కరువు కాటకాలతో కూలీలు అల్లాడుతున్నారనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వాన్ని మన నియోజకవర్గంలో దింపి ఉపాధి హామీ పనిని శంకుస్థాపన చేయించి ఉపాధి హామీ పనిని కూలీలకు చేతినిండా కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు, ఆ పని ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసే యోచనలో ఉందని మండిపడ్డారు, ఈనెల 18వ తేదీన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభ నార్పలలో సాయంకాలం నాలుగు గంటలకు నిర్వహిస్తున్నామని, ఈ సభకు పీసీసీ అధ్యక్షులు వైఎస్ షర్మిల హాజరై ప్రసంగిస్తారని ఈ కార్యక్రమానికి నియోజకవర్గం వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు, కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రెసిడెంట్ బండ్లపల్లి ప్రతాపరెడ్డి జిల్లా ఓబీసీ డిపార్మెంట్ చైర్మన్ రామ్ చరణ్ యాదవ్ , మురళి, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కరోనా సమయంలో వైద్య సేవలు అమోఘం

సీపీఐ అనంత అర్బన్ అభ్యర్థి సీ.జాఫర్

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: కరోనా సమయంలో వైద్యులు అందించిన వైద్య సేవలు అమోఘ మని అనంత అర్బన్ సిపిఐ అభ్యర్థి సి.జాఫర్ పేర్కొన్నారు. సోమవారం కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం ఇండియా కూటమి ఆధ్వర్యంలో భాగంగా సీపీఐ పార్టీ అనంత అర్బన్ అభ్యర్థి సి.జాఫర్ కంకి కొడవలి గుర్తుకు ఓటు వేయాలని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో పనిచేస్తున్న ఉన్నత వైద్యాధికారు లను, మెడికల్ సిబ్బందిని కలసి కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో ముస్లిం, హిందూ స్వచ్ఛంద సంస్థలతో పాటు సిపిఐ పార్టీ పలు సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. రెండో దఫా కరోనా సంయంలో చాలామంది చిన్నారులు ఊపిరితిత్తుల వ్యాధితో మరణించారని తెలిపారు. కరోనా సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు మూఢనమ్మకాలు తెలియజేస్తూ చప్పట్లు, దీపాలు, గోమూత్రం తాగండి అంటూ ప్రచారం చేయడం జరిగిందన్నారు. అప్పట్లో వైద్య వ్యవస్థ ప్రాణాలు తెగించి పని చేయడం వల్ల మరణాల సంఖ్య తగ్గిందన్నారు. మధ్యతరగతి సమస్యలపై పోరాడే సిపిఐ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ అనంత నగర కార్యదర్శి ఎన్ శ్రీరాములు, సహాయ కార్యదర్శి అలిపిర, రమణ, మైనారిటీ సిపిఐ నగర ప్రధాన కార్యదర్శి ఖాజా హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

రూ. 3.08 లక్షల నగదు సీజ్ ...

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు అనంతపురం డీఎస్పీ జి.వీరరాఘవరెడ్డి పర్యవేక్షణలో సోమ వారం టూటౌన్ సీఐ క్రాంతికుమార్ ఆధ్వర్యం లో ఎస్ ఐ రుసింద్ర బాబు పోలీసు సిబ్బంది స్థానిక మున్సిపల్ ఆఫీస్ కార్యాలయం వద్ద సోమవారం వాహనాల తనిఖీ చేపట్టారు. అనంతపురానికి చెందిన బి.శివ శంకర్ నాయ క్ ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.3.08 లక్షల నగదు తీసుకెళ్తున్నాడు. సీజ్ చేసి అనంతపురం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అప్పగించారు. టూటౌన్ పోలీసులతో పాటు ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం రాఘవేంద్ర ఏఈఈ డబ్ల్యూ,ఆర్ డిపార్టెంట్ శివ పీసీ వీడియో సర్వే లెన్స్ టీం బృందాలు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థి గెలుపుకై చేతివృత్తి దారుల సంఘం ప్రచారం

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గం ఇండియా కూటమి అభ్యర్థిగా సిపిఐ తరుపున పోటీ చేస్తున్న సి.జాఫర్ గెలుపు కోసం ఆంధ్ర ప్రదేశ్ చేతివృత్తి దారుల సమాఖ్య ప్రచారం చేస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సి.లింగమయ్య తెలిపారు. సోమవారం సిపిఐ కార్యాల యంలో చేతివృత్తి దారుల సంఘం సమావేశంలో తీర్మానించినట్లు లింగమయ్య ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురం ఉమ్మడి జిల్లాలో ఇండియా కూటమి అభ్యర్థుల గెలుపు కోసం మన వంతు కర్తవ్యంగా కొంతమేరకు ఆర్థిక సహాయంతో పాటు అవకాశం ఉన్న ప్రతి చోట ప్రచారం చేయాలని సమావేశానికి హాజరైన ముఖ్యులు తెలిపారు. ఈ నెల 17 నుండి అనంతపురం అర్బన్ నియోజక వర్గంలో ప్రచార కార్య క్రమాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ప్రారంభ కార్యక్రమంలో అధిక సంఖ్యలో చేతివృత్తిదారులు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఇం డియా కూటమి ఏ బాధ్యతలు ఇచ్చిన తమవంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో గోవిందురాజులు, కె.పోతలయ్య, సి.వి.హరి క్రిష్ణ, ఆది నారాయణ, వీరాంజనేయ, ఈశ్వరయ్య, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్ర గౌడ్ కలిసిన గుమ్మనూరు జయరాం

విశాలాంధ్ర-పామిడి : టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం సోమవారం మాజి ఎమ్మెల్యే ఆర్. జితేంద్ర గౌడ్ నివాసానికి వచ్చారు. నివాసంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో సహకారం అందించాలని జితేంద్ర గౌడ్, ఎం.హెచ్ లక్ష్మినారాయణరెడ్డి, శ్రీనాథ్ గౌడ్, హరినాథ్ గౌడ్, పవన్ గౌడ్‌లను కోరారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి శివకుమార్, జింకల రామకృష్ణ, రామాంజనేయులు, మహమ్మద్ రఫీ, బాబా, మాధవ, సూరి, రాజన్న, చీమల రము, మస్తాన్, పాల్గొన్నారు.

నేడు 'ఇంటింటికి మన విశ్వన్న'

విశాలాంధ్ర-కూడేరు : మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు అరవకూరు 4 గంటలకు పొట్టి చెరువు, 5 గంటలకు బ్రాహ్మణ పల్లి, 6 గంటలకు గోటుకూరు గ్రామంలో ఇంటింటికి మన విశ్వన్న కార్యక్రమం చేపడుతున్నట్లు వైసీపీ మండలాధ్యక్షులు బైరెడ్డి రామచం దర్‌రెడ్డి సోమవారం విలేకరులతో తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమం లో ఉరవకొండ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వర రెడ్డి, అనంత పురం ఎంపి అభ్యర్థి శంకర్ నారాయణ పాల్గొంటారన్నారు. కార్యక్ర మంలో కూడేరు మండల అధ్యక్షుడు, జడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు, జేసీస్ కన్వీనర్ అగ్రిబోర్డ్, చైర్మన్ సింగల్ విండో చైర్మన్ డైరెక్టర్‌లు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వ్యూహం ప్రకారమే సీఎంపై దాడి

విశాలాంధ్ర- డి.హీరేహాళ్ : సీఎం జగన్ మోహన్ రెడ్డిపై జరిగిన రాయి దాడి చాలా పకడ్బందీగా వ్యూహం ప్రకారం, గురిచూసి కొట్టా లని చూశారని వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ళ తిమ్మారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సీఎం జగన్ కదలడం వలన గురి తప్పి కన్ను వద్ద తగిలిందని, దేవుడు దీవెనలు, ప్రజల ఆశీస్సులతోనే కేవలం గాయంతో బయటపడ్డారన్నారు. అయితే దానిని ఖండించాల్సిన పెద్దలు, సంస్కారహీనంగా జగనే దాడి చేయిం చుకున్నారని మాట్లాడుతున్నారన్నారు. జగన్‌ను రాజకీయంగా ఎదుర్కో లేక ఇలాంటివి చేస్తున్నారన్నారు. ప్రజా క్షేత్రంలో జగన్‌ను ఎదుర్కొనే దమ్ము ధైర్యంలేక టీడీపీ, మిత్ర పక్షాలు, కుటిల కుతంత్ర రాజకీయాలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజా క్షేత్రంలో జగన్‌ను ఎదుర్కొనే ధైర్యం దమ్ము లేక టీడీపీ, మిత్రపక్షాలు జతకట్టి పచ్చ గుండాలు చీకటిలో దాడిచేయడం పిరికిపందల చర్యగా అభివర్ణించారు.

రైతుల అకాల అరెస్టు దారుణం

విశాలాంధ్ర-రాయదుర్గం: మార్చి 11 , 2024న కర్ణాటకలోని హావేరి జిల్లా బ్యాడిగి లోని ఏపీఎంసీ మార్కెట్లో జరిగిన గొడవలో రాయదుర్గం మండలం వజ్రవన్నూరు గ్రామానికి చెందిన నలుగురు రైతులను కర్ణాటక పోలీసులు అకారణంగా అరెస్టు చేయడం దారుణమని రాయదుర్గం రైతు రక్షణ వేదిక వ్యవస్థాపకులు గౌని ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన వజ్రవన్నూరు గ్రామానికి వెళ్లి రైతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమ పిల్లలది ఎటువంటి తప్పు లేదని, మిర్చి పంటను విక్రయించుకునేందుకుబ్యాడిగి మార్కెట్‌కు వెళ్లారని, ఒక మిర్చి కొనుగోలు దుకాణంలో మిరపను విక్రయించి, తమకు రావాల్సిన నగదు కోసం వేచి ఉన్న సమయంలో ఈ గొడవ జరిగినట్లు చెప్పారు. అయితే హావేరి జిల్లా బ్యాడిగి పోలీస్ స్టేషన్ అధికారులు క్రైమ్ నెంబర్ 61/2024 లో వెయ్యి మందికి పైగా రైతులను అపరాదులుగా చూపుతూ గొడవ జరిగిన సమయంలో మార్కెట్ యార్డ్ పరిసర ప్రాంతంలో ఉన్నారన్న ఒకే ఒక కారణంతో అమాయ కులైన నలుగురు రైతులను అరెస్టు చేసి తీసుకెళ్లారని వివరించారు. బెయిల్ లభించిన తర్వాత కూడా వారిపై మరో మూడు అక్రమ కేసులు బనాయించారని చెప్పారు. విక్రయించిన మిరప పంటకు సంబంధించిన సొమ్ము కూడా ఇంకా రావలసి ఉందని ఇంతవరకు ఇవ్వడం లేదని తెలిపారు.

హస్తంతోనే సంపూర్ణ అభివృద్ధి ....

కాంగ్రెస్ అభ్యర్థి మధుసూదన్ రెడ్డి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి సోమవారం ఉరవకొండ మండలం ఆమి ద్యాల గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రా నికి ప్రత్యేక హెూదా కావాలన్నా, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిం చాలన్న రైతులకు రుణమాఫీ జరగాలన్న గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వాలన్న హస్తం గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నేత నిఖిల్‌నాథ్ రెడ్డి, సీపీఐ, సిపిఎం, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఇండియా కూటమితోనే రాష్ట్ర, దేశ సంక్షేమం

- అభ్యర్థి గుజ్జల నాగిరెడ్డిని గెలిపించుకుందాం

విశాలాంధ్ర-యాడికి: ఇండియా కూటమి తాడిపత్రి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గుజ్జల నాగిరెడ్డిని గెలిపించుకుందామని కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం నాయకులు పిలుపు నిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ గృహంలో సమావేశం నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే అభ్యర్థి గుజ్జల నాగిరెడ్డిని యాడికి సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ సిపిఐ నాయకులతో కలిసి పూలహారాలతో ఘనంగా సత్కరించారు. గుజ్జల నాగిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి పదేళ్లు ప్రత్యేక హెూదా, రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ, కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య, పెట్టుబడి పై 50 శాతం లాభంతో రైతులకు మద్దతు ధర, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.25 లక్షల ఉద్యోగాల భర్తీ, ఉద్యోగాల భర్తీపైనే తొలి సంతకం, ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి మహిళల పేరు మీద ఐదు లక్షలతో పక్కా ఇల్లు, ఎంతమంది ఉంటే అందరికీ పింఛన్లు అర్హులైన వృద్ధులు వితంతువులకు రూ.4 వేలు, వికలాంగు లకు రూ.6 వేలు పెన్షన్లు పంపిణీ చేస్తామని 9 గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు. కార్యక్ర మంలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీ.టి.రామాంజనేయులు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు నారా యణరెడ్డి సీపీఐ యూత్ నాయకులు మహబూబ్ రబ్బాని, సర్దార్ లతీఫ్, తాడిపత్రి మండల కార్యదర్శి నగరంగయ్య, చిన్న కుల్లా యప్ప, చిన్ని కృష్ణుడు, యాడికి కాంగ్రెస్ మండల కన్వీనర్ బాబు, తాడిపత్రి మండల కన్వీనర్ నరసిం హులు, నరసింహారెడ్డి, గంగిరెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం

... అనంతపురం టీడీపీ ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర-ఉరవకొండ : ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలన్న అర్హులైన పేదలం దరికీ సంక్షేమ పథకాలు అందాలన్నా టిడిపి పార్టీతోనే సాధ్యమని అనంతపురం పార్లమెంటు నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. సోమ వారం ఉరవకొండ మండలం పెద్దకౌకుంట్ల గ్రామం లో ఉరవకొండ నియోజకవర్గం టిడిపి, బిజెపి, జనసేన పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ఉరవకొండ నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్స రాల వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో తీవ్రంగా నష్టపోయిందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజ లు మరోసారి అలాంటి పొరపాటు చేయకుండా టీడీపీని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వంలో బీసీ బడుగు బలహీన వర్గాల నాయకులపై అక్రమంగా కేసులు నమోదు చేసి బీసీ నాయకులను వేధించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఉరవకొండ టిడిపి అభ్యర్థి పయ్యావుల కేశవ్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి గౌతమ్‌కుమార్, బీజేపీ నాయకులు కొనకొండ్ల రాజేష్ పాల్గొన్నారు.

సంక్షేమ సారధి జగన్....

విశాలాంధ్ర-రాప్తాడు: సంక్షేమ సారధి సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి వదిన తోపుదుర్తి శైలజ, సీనియర్ నాయకురాలు గంగుల భానుమతి ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస న్నాయపల్లి ఇందిరమ్మ కాలనీలో సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో ప్రజారంజక, పారదర్శకమైన పాలన అందిస్తూ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైయస్ జగన్‌కు దక్కుతుందన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి రైతులకు గ్రామాల అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి తోడ్పాటు అందించి ప్రజలకు చేరువయ్యారన్నారు. అబద్ధపు హామీలతో చంద్రబాబు మరోసారి ప్రజలను మోసం చేసేందుకు తిరుగుతున్నారని విమర్శించారు.

ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయం

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని జయ నగర్ కాలనీలో సోమవారం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జెసి. అస్మిత్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు. కాలనీ లలో మహిళలు తమ సమస్యలను జెసి. అస్మిత్ రెడ్డికి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కరిస్తానని, మురుగునీటి సమస్య, రోడ్ల సమస్యలను పరిష్కరిస్తాన్నారు. వైసిపి ప్రభుత్వంలో తాడిపత్రి పట్టణం అపరిశుభ్రతకు నిలయంగా మారిం దన్నారు. పట్టణాన్ని పరిశుభ్రతకు, పచ్చదనానికి మారుపేరుగా తీర్చి దిద్దుతామని హామీ ఇచ్చారు. కార్యక్ర మంలో జనసేన పార్టీ పట్టణా ధ్యక్షుడు కే.నరసింహచారి, బీజేపీ నియోజకవర్గ అధ్యక్షుడు రంగ నాథరెడ్డి మండలాధ్యక్షుడు రాంబాబు పాల్గొన్నారు.

ఎన్నికల్లో అధికారులు స్పష్టతతో పని చేయాలి

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : ఎన్నికల్లో అధికారులు పూర్తి స్పష్టతతో పని చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్. ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఎన్నికల సన్నద్ధతపై నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ రిటర్నింగ్ అధికారుల స్థాయిలోనే ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ అధికారులపై ఏవైనా ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకోవాలన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండెక్ట్ అమలుపై ఉద్యోగులందరికీ సర్క్యులర్ పంపించాలని, ఎక్కడైనా ఎంసిసి ఉల్లంఘనలు జరిగితే ఆర్వోలు కేసులను నమోదు చేయాలన్నారు. ఫిర్యాదులన్నిటికీ ఆర్వోలు పరిష్కారం చూపించాలని, రాజకీయ పార్టీల ప్రతినిధు లకు ఫిర్యాదులన్నీ పరిష్కారం అవుతున్నాయనే నమ్మకం కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల కమిషన్ సూచనల మేరకు కనీస సౌకర్యాల కల్పనపై నగరపాలక సంస్థ కమిషనర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించాలన్నారు. అన్ని కేంద్రాల్లో వికలాంగుల కోసం ర్యాంప్ ఉండాలని, ఐదు పోలింగ్ కేంద్రాలు ఒకే దగ్గర ఉంటే ఆర్వోలు తనిఖీ చేయాలని, సౌకర్యాలు కల్పించాలన్నారు. వీడియో గ్రాఫర్లు పోలింగ్ రోజు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవా లన్నారు. సెక్టార్ అధికారుల ఫోన్ నెంబర్ 24 గంటల పాటు పనిచేయాలని సూచించారు. అలాగే జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు.

టీడీపీ నేతల మాయమాటలు నమ్మి మోసపోవద్దు..

విశాలాంధ్ర-శింగనమల : అధికారం దక్కించుకోవడానికి ప్రజ లను మోసం చేస్తూ మాయమాటలు చెప్పే తెలుగుదేశం పార్టీని నమ్మి మోసపోవద్దని పెనుకొండ ఎమ్మెల్యే, అనంతపురం వైసీపీ పార్లమెంట్ అభ్యర్థి మాలగుండ్ల శంకర నారాయణ, శింగనమల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు వైసీపీ జిల్లా అధ్యక్షులు పైల నరసింహయ్య ప్రజలను కోరారు. గార్లదిన్నె మండలం కోటంక, బూదేడు, సంజీవ పురం, కృష్ణాపురం గ్రామాలలో ఇంటింటికీ వెళ్లి ఓటును అభ్యర్థిం చారు. గడిచిన ఐదేళ్లలో దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా రాష్ట్రంలో సంక్షేమ విప్లవం నడిచిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన కార్యక్రమాల వల్ల ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయని అన్నారు, స్కూలుకు వెళ్లే చిన్నపిల్లల నుంచి ముసలి వాళ్ళ వరకు లబ్ధి చేకూర్చారని వెల్లడించారు. సంక్షేమ పాలన ఇలాగే కొనసాగాలంటే మరోసారి జగన్మోహన్‌రెడ్డి సీఎం కావాల్సిన అవసరం ఉందన్నారు. చంద్రబాబు నాయుడు రాక్షస పాలన చూశా మని గుర్తు చేశారు.

టీడీపీని వీడి వైసీపీ పార్టీలోకి చేరిక

.. ఎమ్మెల్యే అనంత సమక్షంలో 300 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : నగరంలోని 9వ డివిజన్ భవానీనగర్‌లో తెలుగుదేశం పార్టీకి షాక్ తగిలింది. టీడీపీ నేతలు గుజ్జల తిరుపాల్, ఆదిశేషు, శివ, సూరితో పాటు సుమారు 300 కుటుంబాలు ఆ పార్టీని వీడి వైసీపీలో చేరారు. సోమవారం భవానీ నగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సమక్షం లో వారంతా వైసీపీ కండువా కప్పుకున్నారు. ఎమ్మెల్యే అనంత వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అనంతపురం నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై వైసీపీలోకి చేరడం సంతోషంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా వైసీపీ విజయం కోసం పని చేయాలని సూచించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అనంతపురంలో అభివృద్ధి జరిగిందని, ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి తోడుగా నిలబడేందుకు తాము టీడీపీ వీడి వైసీపీలో చేరినట్లు గుజ్జల తిరుపాల్ తెలిపారు. అనంత విజయంలో తాము భాగస్వాములవు తామని చెప్పారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే పేదలకు మంచి జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ డిప్యూటీ రీజనల్ కో ఆర్డినేటర్ రాగే పరశురాం, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, బీసీ సెల్ రీజనల్ ఇన్‌చార్జ్ రమేష్‌గౌడ్, కార్పొరేటర్లు ఎం.దేవి, సాకే చంద్రశేఖర్, సైఫుల్లా బేగ్, లీలావతి, కమల్‌భూషణ్, అనిల్‌కుమార్ రెడ్డి, వక్ఫ్‌బోర్డు జిల్లా అధ్యక్షుడు రిజ్వాన్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, జేసీఎస్ క్లస్టర్ కన్వీనర్ లక్ష్మన్న, వైసీపీ నేతలు గంగాధర్, కృష్ణమూర్తి, నదీం తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక గ్రామాలలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్...

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్ ఆదేశాల మేరకు గుంతకల్లు డీఎస్పీ జి.శివభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు సోమవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వ హించారు. విడపనకల్లు మండల పరిధిలోని హంచనహాళ్, గడేకల్లు, జనార్ధనపల్లి, పి.కొట్టాలపల్లి గ్రామాలలో ఈ కవాతు కొనసాగింది. ఈ ఎన్నికలలో ప్రతిఒక్కరు నిర్భ యంగా, స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉరవకొండ రూరల్ సి.ఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సైలు ఖాజా హుస్సేన్, నరేష్, హుస్సేన్ బాషా, గుంతకల్లు సబ్ డివిజన్ స్పెషల్ పార్టీలు, ఉరవకొండ సర్కిల్ పరిధిలోని పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రామగిరి మండలంలో వైసీపీకి షాక్

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : రాప్తాడు నియో జకవర్గం రామగిరి మండలంలో వైసీపీకి గట్టి షాక్ తగి లింది. రెండు దశాబ్దాలుగా కాంగ్రెస్, వైసీపీలో కొనసాగిన ప్రస్తుత రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కట్టుబడి సరళ భర్త రామాంజినేయులు కుటుంబం, వైస్ ఎంపీపీ-2 సంపత్‌కుమార్ వైసీపీకి రాజీ నామా చేసి సోమవారం వెంకటాపురంలోని మాజీ మంత్రి పరిటాల సునీత, శ్రీరామ్, పరిటాల సిద్దార్థ్ సమక్షంలో టీడీపీ పార్టీ కండువా కప్పుకున్నారు. మాదాపురం, నసన కోట పంచాయతీల నుంచి 15 కుటుంబాల వైకాపా నాయ కులు,, పి.ఆర్.కొట్టాల గ్రామం నుంచి, వై.విజయ్‌కుమార్, వై.కళ్యాణ్‌కుమార్, వై.పోతలయ్య, డి.రామాంజనేయులు, కే.వారాదయ్య, జె.ఓబిలేసు, వై.జస్వంత్, ఎస్.నరసింహు లు, వై.లింగమయ్య, కే.జి.కుంట గ్రామం నుంచి కుమ్మర వీరాంజనేయులు, నసనకోట గ్రామం నుంచి కట్టుబడి శ్రీరా ములు, కట్టుబడి ముత్యాలమ్మ టీడీపీలో చేరారన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 16, ఏప్రిల్ 2024

ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

సీడబ్ల్యూసీ సభ్యుడు రఘువీరా రెడ్డి

మాట్లాడుతున్న సీడబ్ల్యూసీ సభ్యుడు రఘువీరా రెడ్డి

విశాలాంధ్ర-గుడిబండ : గతంలో పదేళ్లపాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పేద బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరిగిందని ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మాజీ మంత్రి సిడబ్ల్యుసి సభ్యుడు డాక్టర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి పేర్కొన్నారు. మడకశిర మండలంలోని ఆమిదాల గొంది హరేసముద్రం గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలలో సోమవారం జరిగిన మళ్లీ మన మడకశిర అభివృద్ధి కోసం రండి కదలిరండి కలిసి రండి కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ అభ్యర్థి కరికెర సుధాకర్ తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన గ్రామసభల్లో రఘువీరారెడ్డి మాట్లాడుతూ ఈ పదేళ్ల కాలంలో టీడీపీ, వైసీపీ హయాంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న తయారైందని.. ఒక్క శాశ్వతమైన అభివృద్ధి కొనేని ఎక్కడైనా జరిగిందా అని ప్రశ్నించారు.

గత పదేళ్ల కాలం కాంగ్రెస్ హయాంలో తాము చేపట్టిన భారీ ప్రాజెక్టులు రైల్వే లైన్, శ్రీరామీరెడ్డి తాగునీటి పథకం, పరిశ్రమల స్థాపన, కృష్ణమ్మ జలాలు మొదలైన శాశ్వతమైన అభివృద్ధి పనులు అర్ధాంతంగా ఆగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ, వైసీపీ ప్రభుత్వాలు వాటిని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అందుకే నియోజకవర్గ ప్రజలు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కే.సుధాకర్‌కు ఓట్లేసి గెలిపిస్తే ఈ నాలుగు ప్రధానమైన ప్రాజెక్టులు పూర్తి చేసి మడకశిర నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యతను తాను తీసుకొంటానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె.సుధాకర్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపిస్తే సీడబ్ల్యూసీ సభ్యులు రఘువీరారెడ్డి సహకారంతో మన మడకశిర నియోజకవర్గం మరింత అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, వైకాపా పార్టీల నుండి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే ఈనెల 18న గురువారం ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి మడకశిరకు ఉదయం తొమ్మిది గంటలకు వస్తున్నారని నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మంజునాథ్, సొరంగల నాగరాజు, మల్లికార్జున, ప్రసన్న, భీమయ్య, పూజారి కరియన్న, నారాయణప్ప, దొడ్డయ్య,మూర్తి, పి.దొడ్డయ్య రంగనాథ్ బీరన్న రవి రంగప్ప, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కళాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వం, ప్రజలది

కళాకారిని జయశ్రీ

విశాలాంధ్ర-ధర్మవరం: కళాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని కళాకారిని జయశ్రీ అన్నారు. సోమవారం ప్రపంచ కళా దినోత్సవం ను పురస్కరించుకొని పలు విషయాలను తెలియజేశారు. తాను కళాకారునిగా అని తెలుపుకొనుటకు గర్వపడుతున్నానని ఈ చిత్రకళ భగవంతుడు నాకు ఇచ్చిన వరంగా భావిస్తు న్నానని తెలిపారు. నాలాంటివారు ప్రపంచంలో వివిధ కళలతో జీవనం కొనసాగిస్తున్నారని, మరికొందరు తమ జీవితాలను దుర్భర పరిస్థితుల్లో గడుపుతున్నారని తెలిపారు. నేటి కళాకారులు తమ కళలతో సమాజంలో జరుగుతున్న మంచి, చెడులను చిత్ర లేఖనం, సందేశాల, కళారూపాల ద్వారా తెలుపుతున్నారని, సమాజ అభివృద్ధికి దోహదపడు తున్నారని తెలిపారు. వ్యక్తిగత వికాసానికి ,సమన్వయానికి ఈ కళాకారులు దోహదపడుతున్నారని తెలిపారు. రాబోయే భవిష్యత్ తరాలు కూడా చిత్రకళ, శిల్పకళ, తదితర కళలను అందజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పూర్వకాలంలో రాజుల వద్ద కళాకారులను పోషించేవారని, ఆ కళ లను ఆలయాల్లో ప్రతిష్టించే వారిని తెలిపారు. నేడు కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా ఉన్న వివిధ కళాకారులను ప్రోత్సహించి, వారి జీవన అభివృద్ధిని మెరుగుపరచాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. భారతదేశ సంస్కృతి కళలను కళాకారులే తెలియపరుస్తారని తెలిపారు. అందుకే ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా కళాకారులను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. కళాకారులను ప్రోత్సహించిన నాడే దేశంలో కళాకారులకు మన్ననలు లభిస్తాయని పేర్కొన్నారు.

సంక్షేమ పథకాల రథసారథి జగన్

విశాలాంధ్ర-రొళ్ల: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి అభివృద్ధి చేసే రథసారథి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మాత్రమే సాధ్యమని మడకశిర నియోజకవర్గంలో మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుకు వేసి అసెంబ్లీ పార్లమెంట్ అభ్యర్థులైన ఈరలక్కప్ప, శాంతమ్మను గెలిపించుకొని రాష్ట్రంలో మరోసారి ముఖ్య మంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చేసుకుందామని మడకశిర వైకాపా అభ్యర్థి ఈరలక్కప్ప ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం రత్నగిరి, బాజయ్యపాళ్యం, అలుపనపల్లి, కాకి,కే.బ్యాడగెరి లక్కప్పనపల్లి ఆర్.రంగాపురం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా మడకశిర నియోజకవర్గం వైకాపా అభ్యర్థి ఈరలక్కప్పతో మడకశిర నియోజకవర్గ ఎన్నికల అసెంబ్లీ ఇన్చార్జ్ బి.అనంతరాజు ఓటర్లను అభ్యర్థించారు. ఇంటింటికి వెళ్లి అందరిని పలకరిస్తూ ఐదు సంవత్సరాల్లో ప్రభుత్వం చేసిన మెలును వారికి వివరించారు. గడప దగ్గరకు సంక్షేమ పాలన అందించాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్‌రెడ్డిని చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కుంచిటిగా ఒక్కరిగా కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్.నళిని, ఎంపిపి కవిత విజయరంగేగౌడు. కుంచిటిగా ఒక్కలిగా డైరెక్టర్ నేత్రావతి నియోజకవర్గ జెసిఎస్ కన్వీనర్ రంగనపల్లి నాగేంద్ర వైకాపా మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి వైస్ సర్పంచ్ ఎల్కేపల్లి రాజు. బ్యాడిగెరి లోకేష్ సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ధర్మవరం నియోజకవర్గ సమస్యలు పరిష్కరిస్తా

ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సత్య కుమార్ యాదవ్

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం నియోజకవర్గ సమస్యలను తప్పక పరిష్కరిస్తానని ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. సోమవారం పట్టణంలోని ఒకటవ వార్డు నుండి ఐదో వార్డ్ వరకు వారు తమ ప్రచారాన్ని కొనసాగించారు. ప్రతి వార్డులో నీటి సరఫరా గూర్చి పట్టించుకోవడం లేదన్న ఫిర్యాదు అందుకున్న వారు.. ఎమ్మెల్యే కేతిరెడ్డి పార్టీ పట్టినట్టు వ్యవహరించడం దారుణమని తెలిపారు. వీధుల్లో ఎక్కడకక్కడే మురుగు నిలిచిపోతోందని,.. వీధి దీపాలు లేక రాత్రిళ్లు అంధకారం అలముకొంటోందని,.. రైల్వే అండర్ బ్రిడ్జ్ సక్రమంగా నిర్మించకపోవడం వల్ల వర్షాకాలంలో వర్షం నీటితో పాటు మురుగునీరు కూడా బ్రిడ్జికి చేరడంతో రాకపోకల సమస్య ఏర్పడిందని ప్రజలు మొరపెట్టుకున్నారు. తాను ఎమ్మెల్యే అయిన వెంటనే ఈ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని సత్యకుమార్ యాదవ్ తెలిపారు. చేనేత సమస్య ప్రాతిపదికన పరిష్కరిస్తారని తెలిపారు. కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్, ఉమ్మడి పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సత్యకుమార్‌యాదవ్ గెలుపే ధ్యేయం

విశాలాంధ్ర-ధర్మవరం: టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్‌కు గెలుపునకు సమిష్టిగా కృషి చేస్తామని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. సోమవారం జనసేన పార్టీ నూతన కార్యాలయంలో ఆత్మీయ సమావేశాన్ని వారు నిర్వహించారు. ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ హిందూపూర్ పార్లమెంట్ కూటమి అభ్యర్థి బి కే పార్థసారథితోపాటు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు. చిలక మధుసూదన్‌రెడ్డి మాట్లా డుతూ యుద్ధ సైనికుల్లా పనిచేసి సత్యకుమార్ యాదవును విజేతగా నిలుపుతామని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సైకో పాలనను పారద్రోలి ప్రజాపాలనకు నాంది పలకాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త శ్రీనివాసులు, మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, పురంశెట్టి రవి, గుర్రం జయ చంద్ర పాల్గొన్నారు.

హాల్ టికెట్లు సిద్ధం...

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని గుట్ట కింద పల్లిలో గల మోడల్ స్కూల్లో ఆరవ తరగతి ప్రవేశాలకు సంబంధించిన పరీక్షల హాల్ టికెట్లు సిద్ధంగా ఉన్నాయని ప్రిన్సిపాల్ పద్మశ్రీ తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి ప్రవేశానికి సంబంధించిన ఈ పరీక్ష ఈనెల 21వ తేదీన ఉదయం 10 నుండి 12 గంటల వరకు ఉంటుందన్నారు. ఉదయం 9 గంటలకే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. హాల్ టికెట్లను వెబ్‌సైట్ లో పొందుపరిచామని, విద్యార్థులు డౌన్లోడ్ చేసుకోవాలన్నారు.

ఇంటర్ ఫలితాల్లో షేక్ దుర్రే నాజ్ రాష్ట్ర మూడవ ర్యాంకు

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని తారకరామాపురంలోని షేక్ రహమతుల్లా షేక్ నూర్జహాన్ కుమార్తె షేక్ దుర్రేనాజ్ ఇటీవల ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో రాష్ట్ర మూడవ ర్యాంకు సాధించింది. వాసవి జూనియర్ కళాశాల అధ్యాపకులు కృషి ఎంతో ఉందని తల్లిదండ్రులు తెలిపారు. చిన్ననాటి నుండి నా కుమార్తెకు చదువు పట్ల ఎంతో ఆసక్తి ఉందని, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో కూడా 435/440 మార్కులతో స్టేట్ మొదటి ర్యాంకు సాధించిందని, నేడు ద్వితీయ సంవత్సరంలో మూడవ ర్యాంకును(980/1000) సాధించడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఇంతటి వాసవి జూ.కళాశాల ప్రిన్సిపాలు అధ్యాపకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బి.ఎస్ మక్బూల్‌కు బ్రహ్మరథం...

విశాలాంధ్ర-తలుపుల: రాబోయే సార్వత్రిక ఎన్నికలలో కదిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న బి.ఎస్ మక్బూల్‌కు పల్లె ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. సోమవారం తలుపుల మండలంలోని లక్క సముద్రం, బత్రేపల్లి, కుర్లి పంచాయతీలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నిరుపేదల కడుపు నిండాలన్నా వారి బతుకులు మారాలన్నా వైసీపీతోనే సాధ్యమవుతుందని గ్రామస్తులకు సూచించారు. మాయమాటలతో మోసం చేయడానికి కొత్త ఎత్తుగడలతో వస్తున్న ప్రతిపక్ష కూటమి సభ్యులకు ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పూల శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ భాష,సేవాదళ్ జోనల్ ఇంచార్జి డీకే బాబు ఎంపీపీ రఫీ నాయక్ జడ్పీటీసీ గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల జీతాలు చెల్లించాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి : పెండింగ్‌లో ఉన్న మున్సిపల్ కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలని మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ సోమవారం మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సోమవారం కమిషనర్ అంజయ్యకు వినతిపత్రం అందజేశారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కార్మికులకు రావాల్సిన హెల్త్ అలవెన్సులు, పిఎఫ్, ఈఎస్ఐ, వెంటనే చెల్లించాలన్నారు. మున్సిపల్ కార్మికులకు జీతాలు పడకపోవడంతో ఉగాది, శ్రీరామనవమి పండగల సందర్భంగా అప్పు తెచ్చుకొని పండుగ చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. కుటుంబాన్ని పోషించుకోలేక బ్యాంకులో ఈఎంఐ కట్టలేక, వడ్డీలకు అప్పులు తెచ్చుకొని పిల్లల చదువులకు ఫీజు కట్టలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సమస్య పరిష్కారం కాకపోతే పోరాటాలు శరణ్యమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు నాగార్జున, నరసింహులు, రామయ్య, ఇంజనీరింగ్ కార్మికులు. రమణ,రమేష్, గణేష్,వెంకటేష్, అండర్ డ్రైనేజ్ యూనియన్ నాయకులు నాగరాజు, నరసింహులు పాల్గొన్నారు.

బాలయ్యను మరోసారి ఆశీర్వదించండి..

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్: సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే బాలయ్యను మూడోసారి మీ అమూల్యమైన ఓటుతో ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తారని సోమవారం ఆయన సతీమణి వసుంధర ఎన్నికల ప్రచారంలో తెలిపారు. చిలమత్తూరు పంచాయతీలోని మరవ కొత్తపల్లి లక్ష్మీపురం, వెంకటాపురం, వీరాపురం, ఆదేపల్లి, కొత్త చామలపల్లి, పాతచామలపల్లి, చిల మత్తూర్ తదితర గ్రామాలలో పర్యటిస్తూ అన్ని వర్గాలకు అండగా ఉండి టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే బాలయ్య, పార్థసారథి, సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఆమెతో పాటు బాలయ్య అక్క లోకేశ్వరి టిడిపి ఇన్చార్జ్ శ్రీనివాసరావు, సురేంద్ర, రంగారెడ్డి ప్రచారం నిర్వహించగా ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ప్రజలు ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో తీవ్రంగా నష్టపోయారని, తమ బిడ్డలు ఉన్నత చదువులు చదువుకున్నారని ఉపాధి అవకాశాలు లేకపోవడం తో ఇతర రాష్ట్రాలకు వలస వెళుతున్నారన్నారు. వీరాపురం పంచాయతీ వెంకటా పురం టీడీపీ నాయకుడైన రఘు ఆధ్వర్యంలో వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీకండువా కప్పుకున్నారు. ఎన్నికల్లో గెలిపిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు అందిస్తా రని హామీ ఇస్తూ ముందుకు సాగారు.

టీడీపీకి ఓటేసి నవ శకానికి నాంది పలుకుదాం

- అభివృద్దే ఎజెండాగా పని చేస్తా అవకాశం ఇవ్వండి
- కందికుంట వెంకట ప్రసాద్ ..

విశాలాంధ్ర-కదిరి: టీడీపీ కి ఓటేసి నవశకానికి నాంది పలుకుదామని టీడీపీ, జనసేన బిజేపీ కూటమి అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం రూరల్ పరిధిలోని ముత్యాల చెరువు, అల్లీపూర్ తండా, వరిగిరెడ్డి పల్లి లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తాలూకా అభివృద్దే ఎజెండాగా పని చేస్తానని హామీ ఇస్తూ ప్రచారం నిర్వహించారు. గడచిన అయిదేళ్లలో దేశంలో అనేక రాష్ట్రాలు అభివృద్ధిచెందుతుంటే ఆంధ్రప్రదేశ్ మాత్రం కొన్ని దశాబ్దాలు అభివృద్ధిలో వెనుకబడి పోయిందని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే చంద్రబాబును మరో మారు ముఖ్యమంత్రిని చేయాలని కోరారు.జగన్ మోహనరెడ్డి అధికారమే లక్ష్యంతో ఆకాశమే హద్దుగా హామీలు ఇచ్చి అధికారం వచ్చాక రాష్ట్ర ప్రజలకు అర చేతిలో వైకుంఠం చూపిస్తున్నారని ఎద్దేవ చేశారు.జగన్ నొక్కుతున్న బటన్ల ద్వారా, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేయడం తప్ప జగన్ ఈ అయిదేళ్లలో అభివృద్ధి చేసింది శూన్యమన్నారు. బడుగు, బలహీన, సామాజిక వర్గాల ప్రజలు జగన్ పాలనలో అష్ట కష్టాలు పడుతున్నారని వచ్చే సార్వత్రిక ఎన్నికలలో టిడిపిని గెలిపించడానికి నేటి నుండి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎవరైనా ప్రశ్నిస్తే అన్యాయంగా దౌర్జన్యాలు, పోలీసుల కేసులు రాష్ట్రంలో నిత్యకృత్యం అయ్యాయన్నారు.సైకిల్ గుర్తు పై వజ్రాయుధంమైన (ఓటు) ఎమ్మెల్యేగా నన్ను (కందికుంట ప్రసాద్) చంద్రబాబు బాబు నాయుడు ని భారీ మెజారిటీతో గెలిపించాలని,నవ శకానికి నాంది పలకాలనీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చెన్న కేశవులు, తెలుగు యువత నాయకులు హరి, తిరుపాల్ యాదవ్, గంగులప్ప పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలతో నిరుపేదల జీవితాల్లో వెలుగు

- మద్యం ద్వారా జగన్ లక్ష కోట్లు లూటీ...
-రాష్ట్ర అభివృద్ధి కావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి...
ఉమ్మడి ఎంపీ అభ్యర్థి బి కే పార్థసారథి, ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ..

విశాలాంధ్ర-గోరంట్ల : జిల్లా పెనుగొండ నియోజకవర్గం గోరంట్ల మండలంలో నిర్వ హించారు. టీడీపీ అదినేత చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు పేద, మధ్యతరగతి జీవితాల్లో వెలుగులు నింపుతాయని ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ, మద్యం ద్వారా జగన్ లక్ష కోట్లు లూటీ చేసాదని, రాష్ట్ర అభివృద్ధి మన ప్రాంతం అభివృద్ధి కావాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ఎంపీ అభ్యర్థి బికే పార్థసారథి పేర్కొన్నారు. మండల కన్వీనర్ సోమశేఖర్, మాజీ సర్పంచ్, సింగల్ విండో ప్రెసిడెంట్ ఉత్తమ రెడ్డి, మాజీ సర్పంచ్ తిరుపాల్ ఆధ్వర్యంలో సోమవారం గోరంట్ల మండలం గౌనివారిపల్లి పంచాయతీ పరిధిలోని కమ్మలవాండ్ల పల్లి, భగవంతపల్లి, చెట్లమొరం పల్లి, గౌనివారిపల్లి, సీనప్పల్లి గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గౌనివారిపల్లిలో యాపిల్ పండ్ల గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తే మహిళలకు దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తామని ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని, ప్రతి రైతుకు ఏడాదికి పెట్టు బడి ఖర్చు కింద రూ.20 వేల ఆర్థిక సహాయం అందించే బాధ్యత టీడీపీ తీసుకుంటుందని తెలిపారు.

వైసీపీకి మరొక్కసారి పట్టం కట్టండి...

విశాలాంధ్ర,గోరంట్ల : వైసీపీ హయాంలో అన్ని వర్గాలకు సమ న్యాయం జరిగిందని, సార్వత్రిక ఎన్నికల్లో మరొక్కసారి పట్టం కట్టాలని రాష్ట్ర మంత్రి, పెనుగొండ నియోజకవర్గం ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ పేర్కొన్నారు, సోమవారం గోరంట్ల మండలం కలగేరి, మల్లాపల్లి, బుచేపల్లి, గడ్డం తాండా, పుట్టగుండ్ల పల్లి, గుంతపల్లి తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని మంత్రి ఉషాశ్రీచరణ్ చేపట్టారు, తమ్ముడూ , అన్నా అక్కా.. మన గుర్తు ఫ్యాను గుర్తమ్మా.. ఇదిగో అవ్వా.. తాతా ... ఎమ్మెల్యే అభ్యర్థి నేను మీ ఇంటి ఆడపడుచు కురుబ ఉషాశ్రీచరణ్, హిందూపురం పార్లమెంటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మని అఖండమైన మెజారిటీతో గెలిపించాలని కోరారు. మూడు జెండాల పార్టీ నాయకుల మాయమాటలు నమ్మి రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి లేని రాష్ట్రంగా చేయవద్దని కోరారు. మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను చేసుకోవాలని లేకపోతే అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, పరిశ్రమలు ఆగిపోతాయని తెలిపారు, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, పాటూరి శంకర్‌రెడ్డి, శివానంద, మహబూబ్ సాబ్, మల్లికార్జున లక్ష్మి రెడ్డి, వేమారెడ్డి, భాస్కర్ రెడ్డి, సిద్ధారెడ్డి పాల్గొన్నారు

డిగ్రీ కళాశాల ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

విశాలాంధ్ర- ధర్మవరం: డిగ్రీ కళాశా లలో ఫైనల్ ఇయర్ విద్యా ర్థులకు వీడ్కోలు ఇవ్వడం ఆనవాయితీ తోపాటు అత్యంత ఆనం దదాయకమైన పండుగని కరెస్పాం డెంట్ చాంద్ బాషా, అధ్యక్షులు పోలా ప్రభాకర్, కళాశాల ప్రిన్సిపాల్ ఫణి కుమార్ తెలిపారు. సోమవారం శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో ఫైనల్ ఇయర్ విద్యార్థులకు జూనియర్ విద్యార్థులు ఘనంగా వీడ్కో లు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కళాశాల కరస్పాం డెంట్ చాంద్ భాషాతో పాటు పోలా ప్రభాకర్ డైరెక్టర్లు బండ్లపల్లి రంగనాథ్, డాక్టర్ బి వి. సుబ్బారావు, రమణ, అక్రమ్, ప్రిన్సిపాల్, ఫణి కుమార్ హాజరయ్యారు. అనంతరం కరెస్పాండెంట్, డైరెక్టర్లు, ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పట్టణంలోనే ప్రథమ స్థానంతో ఉన్న మా కళాశాల పేరును మంచి ఫలితాలు తెచ్చి నిలబెట్టాలని కోరారు. బీటెక్ కోర్సులకు దీటుగా డిగ్రీ కోర్సులను డిజైన్ చేశారని, డిగ్రీ విద్యార్థులు ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవడంలో బీటెక్ విద్యార్థులకు ఏమాత్రం తీసిపోరని తెలిపారు. ప్రతి విద్యార్థి కష్టపడి, ఇష్టపడి చదివినప్పుడే మంచి ఫలితాలతో తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని కోరారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్ర మాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



విశాలాంధ్ర- ధర్మవరం: ప్రమాదాలు జరిగిన ప్పుడు ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని ఫైర్ ఆఫీసర్ రాజు తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల్లో సందర్భంగా సోమవారం రెండవ రోజు ఆర్టీసీ బస్టాండ్ కళా జ్యోతి సర్కిల్‌లో అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వాటర్ డెమో ద్వారా తెలియజేశారు. కరపత్రాలను బ్రోచర్లను పంపిణీ చేశారు. ప్రస్తుతం వేసవి కాలం కావడంతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని తెలిపారు. ఇతర వాణిజ్య సంస్థలు విద్యుత్ వినియోగంలో తగిన జాగ్రత్తలను తీసుకుంటూ, రాత్రిపూట దుకాణంలో ఉండే విద్యుత్తును ఆఫ్‌చేసి తాళాలు వేసుకొని వెళ్లాలని ప్రతిఒక్కరూ అగ్నిమాపక పరికరాలను తప్పనిసరిగా ఉంచుకోవాలని, తద్వారా ప్రమాదాలను నివారించే అవకాశం ఉంటుందని తెలిపారు.

టీడీపీలోకి 55 కుటుంబాల చేరిక

విశాలాంధ్ర-పెనుకొండ: నియోజకవర్గం పరిగి మండల కేంద్రానికి చెందిన 15 వైసీపీకి చెందిన మైనార్టీ కుటుంబాలు సోమవారం టీడీపీలో చేరారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. పెనుకొండ మండలం దుద్దేబండ పంచాయతీ నుండి 10 కుటుంబాలు, రొద్దం మండలం కలిపి పంచాయతీకి చెందిన 25 వైసీపీ కుటుంబాలు, సోమందేపల్లి మండలం సుద్దకుంటపల్లి గ్రామం నుండి 5 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వీరందరూ వైసీపీ భావాలు నచ్చక తెలుగుదేశం పార్టీ పంచన చేరామని చెప్పారు. తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు అరుణ్ రెడ్డి, వైశాలి శివయ్య, బోయ రామకృష్ణ, కన్వీనర్ సిద్ధి లింగప్ప, పోతిరెడ్డి, వడ్డీ హనుమయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్‌లో కస్తూరిబా కళాశాల విద్యార్థినుల ప్రతిభ..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని మోటుమర్ల గ్రామం వద్దగల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులు ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో చక్కటి ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ చంద్రకళ పేర్కొన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ మా కళాశాలలో కేవలం సీఈసీ గ్రూపు మాత్రమే ఉన్నదని, మొదటి సంవత్సరం 35 మందికి 18 మంది పాస్ అయ్యారని, 51.4 శాతం, ద్వితీయ సంవత్సరంలో 22 మందికి గాను 12 మంది ఉత్తీర్ణులై, 54.5 శాతం నమోదు కావడం జరిగిందన్నారు. ఇందులో టాపర్‌గా ప్రథమ సంవత్సరం సీఈసీలో కె.తనూజ లక్ష్మి447/500, ద్వితీయ సంవత్సరంలో బి.వైశాలి 808 మార్కులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు.

వాహనం ఢీకొని ద్విచక్రవాహనదారుడి మృతి

విశాలాంధ్ర-ముదిగుబ్బ : ఎం.కొట్టాల సమీపంలో గుర్తుతెలియని వాహనం స్కూటీని ఢీకొన్న ఘటనలో ఓవ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ నరసింహులు తెలిపిన వివరాలు.. కదిరి మండలం రాచువారి పల్లి తండాకు చెందిన శంకర్ నాయక్ కుమారుడు అశోక్ నాయక్(28) ఆదివారం ముదిగుబ్బ నుండి స్వగ్రామమైన రాచువారి పల్లి తాండకు స్కూటీ వాహనంలో వెళుతుండగా, ఎం.కొట్టాల సమీపంలోకి రాగానే అర్ధరాత్రి సమయంలో ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనం స్కూటీని ఢీకొట్టడంతో అశోక్‌నాయక్ మృతి చెందాడు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 16, ఏప్రిల్ 2024

మాతృ శిశు మరణాలపై సమీక్ష

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఇబి దేవి అధ్యక్షతన గత మాసంలో జిల్లాలో జరిగిన 6 శిశు మరణాలు, 2 మాతృమరణాలుకు కారణాలపై సంబంధిత ఆ ప్రాంత డాక్టర్స్, సిబ్బందితో సోమవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ.బి దేవి మాట్లాడుతూ మాతృ మరణాలు శిశు మరణాలు నివారిం చాలని, శిశు మరణం కానీ మాతృ మరణం కానీ జరిగినప్పుడు మరణానికి గల కారణాలు తెలుసుకొని. మరో సారి అలాంటికారణంతో మరణం జరగకుండా డాక్టర్స్, సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఐసిడియస్. ప్రాజెక్టు వారు గర్భిణీ స్త్రీ లకు అందించే న్యూ ట్రిషన్ ఫుడ్‌ను సంపూర్ణ ముగా తీసుకొనేలా చూసి రక్త హీనతతో బారిన పడకుండా చూడాలన్నారు. మాతృ మరణం జరిగి నపుడు జిల్లా నోడల్ టీం క్షేత్ర స్థాయికి వెళ్లి విచారించాలన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీని 12 వారలు లోపు రిజిస్ట్రార్ చేసుకొని. ఆమెకు అన్నిరకాల వైద్య పరీక్షలు. వైద్యసేవలు అందించాలని కోరారు ,ఏ తల్లి ప్రసవ అనంతరం అధిక రక్తస్రావంతో మరణించకూడదన్నారు. ప్రమాదకర లక్షణాలు వున్న గర్భిణీ స్త్రీలపట్ల తగిన జాగ్రతలు తీసుకొంటూ సుఖప్రసవం జరిగేలా చూడాలని ఆదేశించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకు కనీసం 10 డెలివరీలు చేయాలన్నారు. జిల్లా ఆసుపత్రుల కో ఆర్డినేటర్ డా.పాల్ రవి కుమార్ ,ప్రభుత్వ ఆసుపత్రి నిపుణులు డా నవీన్, డా శంకర్ నారాయణ, డా అరుణ జ్యోతి ,ఐ సి డి యస్ ప్రాజెక్ట్ డైరెక్ట. డా.శ్రీదేవి, 108 వాహనాల కో ఆర్డినేటర్. సంజీవ్ రెడ్డి పాల్గొన్నారు.

కిడ్నీ మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

విశాలాంధ్ర-కదిరి: ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కిడ్నీ సంభంధిత రోగులకు డయాలసిస్ గదులను, పరికరాలను పెంచి వారి సమస్యను పరిష్కరించాలని అఖిల భారత చిరంజీవి యువత కదిరి నియోజకవర్గం అధ్యక్షులు లక్ష్మణ కుటాల పేర్కొన్నారు. సోమవారం సూపర్డెంట్ డా. హుస్సేన్‌కు వినతి పత్రాన్ని అందించారు. నియోజకవర్గంలో 10 మండలాలకు కలిపి కదిరిలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ మాత్రమే సర్వజనాసుపత్రికి నిత్యం వందల సంఖ్యలో రోగులు వస్తుంటారని డయాలసిస్ రోగులు అధిక సంఖ్యలో కిడ్నీ రోగులు అనంతపురం, తిరుపతి వంటి నగరాలకు వెళ్లాలంటే అధిక ఖర్చులతో తీవ్రమైన అవస్థలు పడుతున్నారని తెలిపారు. సహృద యంతో డయాలసిస్ పరికరాలను, వైద్యులను,గదులను పెంచి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కి వస్తున్న కిడ్నీ భాధితుల సమస్యను త్వరిత గతిన పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో రాజేంద్ర, చంద్రశేఖర్ తనకంటి, సోము శేఖర్, కృష్ణకాంత్, చక్రి, మధు, అరవింద్, కార్తిక్ పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళికి లోబడి వ్యవహరించాలి

విశాలాంధ్ర-రాప్తాడు: వచ్చే నెలలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని రిటర్నింగ్ అధికారి వసంతబాబు సూచించారు. రాప్తాడు తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. సాధారణ ఎన్నికలు 2024నియమావళి ప్రకారం ప్రచారం, సభలు, అనుమతులకు ఇతర కార్యకలాపాల కోసం వచ్చే రాజకీయ పార్టీల దరఖాస్తులను ఎన్నికల నియమాలు లోబడి అనుమతులు మంజూరు చేస్తుందన్నారు.సువిధ యాప్ ద్వారా ఎన్నికల ప్రచార సభలకు, సమావేశాలకు సువిధ లో లాగిన్ అయితే నిబంధన లోబడి వెంటనే అనుమతులు మంజూరు చేస్తామని, దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిబంధనలకు లోబడి ఉన్న వాటికి నిర్ణీత గడువులోపు అనుమతులు జారీ చేసేలా చొరవ చూపుతామన్నారు. పార్టీల ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు అన్ని రకాల రిజిస్ట్రర్లు తప్పకుండా మెయింటైన్ చేయాలని, ఏ పార్టీకి కానీ, ఎవరికైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తమను నేరుగా సంప్రదించాలన్నారు. ఎన్నికల నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు. కార్యక్రమంలో డీటీ సురేష్, ఏఈఆర్ఓలు, డీటీలు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల కేంద్రంలోని నేతాజీనగర్‌కు చెందిన సాకలి రామలిం గప్ప (55) స్థానిక చెరువులో ప్రమాదవశాత్తు మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు స్థానికులు తెలియజేసిన వివరాల మేరకు రామలింగప్ప అతని భార్య నరసమ్మ వృత్తిరీత్యా బట్టలు ఉతకడానికి వెళ్లి అందులో నుంచి ఒక బట్ట చెరువులో జారిపోవడంతో దాన్ని తీయడానికి వెళ్లిన రామలింగప్ప నీటిలో పడి గిలగిలా కొట్టుకుంటు మృతి చెందాడు అతనిని రక్షించడానికి వెళ్లిన అతని భార్య కూడా ప్రమాదంలో పడింది ఆమె గట్టి కేకలు వేయడంతో చుట్టుపక్కల ఉన్న స్థానికుల వచ్చి ఆమెను రక్షించారు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. చాకలి వృత్తి చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్న ఇంటి పెద్ద చనిపోవడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అమలుకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు.

ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని గెలిపించండి..

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని ఒకటవ, రెండవ వార్డ్, చిన్న బజార్ తదితర కాలనీలో రాబోవు ఎన్నికలలో వైసిపి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని గెలిపించాలని వైసిపి ముస్లిం మైనార్టీ నాయకుడు ఫయాజ్ బాష ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి పేదవాని ముంగిటికే సంక్షేమ పథకాలు అందజేసింది అన్నారు. వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి దేశంలో ఏ ప్రభుత్వం చేయనివిధంగా అవ్వ, తాతలకు, దివ్యాంగులకు వారి ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ పంపిణీ చేసిందన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు చెప్పే అబద్ధపు వాగ్దానాలను నమ్మి మోసపోకండని ప్రజలకు తెలియ జెప్పారు. ఈ కార్యక్రమంలో వక్ బోర్డ్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు షాషావలి, వై.మహబూబ్ బాషా, వైసిపి నాయకులు పొట్ల షఫీ, రియాజ్, కొడవండ్లపల్లి వలి, షబ్బీర్ పాల్గొన్నారు.

అగాపే ఆశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-యాడికి: యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో సోమవారం యాడికి ఎమ్మార్వో ఆఫీస్ లో పనిచేస్తున్న ఆర్.ఐ కంసాలి ఆనంద్ బాబు, భార్య పల్లవి దంపతుల కుమార్తె సాహితీ 9వ పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలోని వారికి అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ ఆనంద్ బాబు, చిన్న కుమార్తె జోషిత మరియు కుటుంబ సభ్యులు, స్నేహితులు పాల్గొన్నారు. ఆశ్రమ ఫౌండర్ బత్తుల ప్రసాద్ ఆశ్రమంలోని వారంతా ఆ బిడ్డని ఆశీర్వదించి వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు పెడబల్లికి మంత్రి రాక

విశాలాంధ్ర - ఎన్పీ కుంట: మండల పరిధిలోని పెడబల్లి సచివాలయం పరిధిలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కదిరి నియోజకవర్గం వైఎస్ఆర్ సిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ అహ్మద్, హిందూపురం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ లు మంగళవారం (నేడు) పర్యటన చేయనున్నట్లు వైఎస్ఆర్ సిపి నాయకులు హరీష్ రెడ్డి వివరించారు. బలిజిపల్లి పెడపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచార కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వైసిపి నాయకులు మంత్రితోపాటు మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాష, కదిరి నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పూల శ్రీనివాసులు రెడ్డి, వజ్ర భాస్కర్ రెడ్డి , మండల కన్వీనర్ రంగారెడ్డి తదితరులు వివరించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పెడబల్లి, బలిజపల్లి పంచాయతీలలో నిర్వహించే ఎన్నికల ప్రచారంలో మండలం నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు వైసీపీ అభిమానులు తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, పెడబల్లికి చెందిన యువ పారిశ్రామిక వేత్త ముసల్ రెడ్డి గారి హరీష్ రెడ్డి పిలుపునిచ్చారు.

సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని రాయలచెరువు గ్రామంలో మండల టిడిపి నాయకులు సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. తాడిపత్రి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జెసి అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలోని 55వ బూత్ లో ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు తెలుపుతూ వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి జెసి అస్మిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత కార్యదర్శి పరిమి చరణ్, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, 55వ బూత్ కన్వీనర్ నరేంద్రబాబు తదితర తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

టీడీపీకి పట్టం కట్టండి...

విశాలాంధ్ర-శింగనమల: ఎన్నికల ప్రచారం లో భాగంగాశింగనమల నియోజకవర్గం ఎల్లనూరు మండలం దంతలపల్లి ఎస్ కొత్తపల్లి గ్రామాలలో టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ ఆధ్వర్యంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు, సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు ప్రచారం కార్యక్రమంలో సింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, మంటిమడుగు కేశవరెడ్డి మండల టిడిపి నాయకులు ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలుపాల్గొన్నారు.

అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా..

విశాలాంధ్ర-కణేకల్లు: తెలుగుదేశం పార్టీకి అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని మాజీ మంత్రి, రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులు, ఎంపి అభ్యర్థి అంబికా లక్ష్మినారాయణలు పేర్కొన్నారు. సోమవారం మండలంలో గంగలాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో అవ కాశం కల్పిస్తే అన్ని వర్గాలకు అండగా ఉంటానని టీడీపీ, జనసేన బీజేపీ కూటమితో అన్ని వర్గాలు అభివృద్ధి చెందు తాయని పేర్కొన్నారు. ఇంటింటికి వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో ఇంటింటా తిరుగుతూ ప్రతి ఒక్కరిని ఆప్యాయతగా పలకరిస్తూ యోగక్షేమాలు తెలుసుకుంటూ ప్రచారం నిర్వహించంగా ప్రజల నుండి విశేష స్పందన లభిస్తున్నది. ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో తీవ్రంగా నష్టపోయామని ప్రజలు తెలిపారు. ఇతర ప్రాంతాల, ముఖ్యంగా కనేకల్ రాత్రి సమయంలో కిహాస్పిటల్ కు, వెళ్లాలంటే, వేరే గ్రామాల, మీదగా వెళ్లే దుస్థితి నెలకుందని ఆయా గ్రామస్తులు తమ బాధను వ్యక్తం చేశారు. అంతేకాకుండా మా గ్రామానికి రాకపోకల, అంతరయం బ్రిడ్జి మరమ్మత్తులు, పరీక్ష సమయంలో పిల్లలు రాకపోకల ఎదుర్కొంటున్న సమస్యలు గురించి కాలువ ఎదుట వాపోయారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్య పూర్తిగా పరిష్కరిస్తానని చెబుతూ ముందుకు సాగడం జరిగింది. ఈ ఎన్నికల్లో టిడిపిని ఆదరిస్తాం కాలువ శ్రీనివాసు లును అఖండ మెజారిటీతో గెలిపిస్తా మని ప్రజలు ముక్త కంఠంతో తేల్చి చెబుతున్నారు. ఈ ఎన్నికల్లో గెలిపిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడ తానని హామీ ఇస్తూ ముందుకు సాగారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. మండల కన్వీనర్ లాలెప్ప, క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్, మారుతి ప్రసాద్, సుదర్శన, ఆది, రైతు డిపో చాంద్, రైస్ మిల్లు చంద్ర, మాల్యం ప్రభాకర్, స్థానిక లీడర్, బిజెపి మండల అధ్యక్షులు మల్లయ్య చౌదరి, సత్యనారాయణ రెడ్డి, జనసేన నాయకులు కార్యకర్తలు, నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామస్తుల ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-పెనుకొండ : మండల పరిధిలోని అడ్డాదా కులపల్లి గ్రామం నందు సోమవారం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థు సవితమ్మ హిందూపురం తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి బి కే పార్థసారథి తరఫున గ్రామంలో వాడవాడల తిరుగుతూ పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను బాబు షూరిటీ బాబు గ్యారంటీ పథకాలను వివరిస్తూ అభివృద్ధి జరగాలంటే టీడీపీ అధికారంలోకి రావాలని కోరుతూ సైకిల్ గుర్తుకే ఓటేయాలని ఓటర్లను స్మరించుకుంటూ మండల టీడీపీ నాయకులు గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. సమస్యలను పరిష్కరిస్తామని, వారికి భరోసా కల్పిస్తూ మంచినీరు రోడ్లు గృహ నిర్మాణము తదితర అంశాలను ఎన్నికల అనంతరం టీడీపీ అధికారంలోకి రాగానే పూర్తి చేస్తామని, పెన్షన్లు వికలాంగుల పెన్షన్లు పెంపు కార్యక్రమం గురించి వివరించ సాగారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మమతా దండు ప్రసాద్, నంజాప్ప చిన్న వెంకటరాముడు కేశవయ్య ప్రసాద్ గోపాల్ బాలాజీ కుపేందర్ నాయక్, అంజనప్ప ప్రచారాన్ని నిర్వహించారు.

టీడీపీని అధికారంలోకి తెచ్చుకుందాం..

విశాలాంధ్ర-రాప్తాడు: ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి శూన్యమని టిడిపి మండల ఇన్చార్జి ధర్మవరపు మురళి ఆరోపించారు. మండలంలోని ఎం బండమీద పల్లి లో సోమవారం సాయంత్రం బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మండలంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి దోపిడీలతో దౌర్జన్య పాలన సాగించారన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీతతోనే రాప్తాడు మండలం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని, వచ్చే ఎన్నికల్లో పరిటాల సునీతను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుని చంద్రబాబును సీఎంగా చేద్దామన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ పంపు కొండప్ప ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శ్రీనివాసులు, గంగలకుంట రమణ కృష్ణ మాజీ కన్వీనర్లు సాకే నారాయణస్వామి, గజ్జల నారాయణస్వామి, పంపు ఇంద్ర, డిష్ వెంకట రాముడు, సోమర నారాయణస్వామి, సర్పంచులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

60 మంది వలంటీర్లు రాజీనామా

విశాలాంధ్ర-ఎన్పీ కుంట: మేము సైతం జగనన్నకు తోడుగా వైసిపి గెలుపు కోసం పనిచేస్తామని మండలంలో 60 మంది వాలంటీర్లు సోమవారం స్వచ్ఛందంగా వాలంటరీ పదవికి రాజీనామా చేశారు. మండల పరిధిలో మూకుమ్మడి రాజీనమాలు చేసిన వాలంటీర్లుగా ప్రజలకు సేవ చేసే అవకాశం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తమకు కల్పించారని,పార్టీలకు అతీతంగా తమకు కేటాయించిన ఇళ్లలోని ప్రజలకు సేవలందిస్తూ చేసామన్నారు. అయితే ప్రతిపక్ష తెలుగుదేశం అధినేత చంద్రబాబు కుట్రపన్ని తన బినామీ అయిన నిమ్మగడ్డ ప్రసాద్ ద్వారా ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేయించి వాలంటీర్లతో పింఛన్లు పంపిణీ చేయొద్దని ఆదేశాలు ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఈ కారణంగానే తామంతా పదవులకు రాజీనామాలు చేశాం. అయితే ప్రజాసేవకు అవకాశం కల్పించిన జగనన్న కోసం మేము సైతం అండగా ఉంటామంటూ ఎస్ పి కుంట మండలానికి చెందిన వాలంటీర్లు తమ పదవికి రాజినామా చేసి జగనన్న గెలుపు కోసం ఎన్నికల ప్రచారంలో పాల్గొంటామన్నారు. ఇంటింటా తిరుగుతూ జగనన్నను మరోమారు ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు, కదిరి ఎమ్మెల్యే అభ్యర్తి బి ఎస్ మక్బూల్ విజయం సాధించేందుకు కృషి చేస్తామన్నారు.

శ్రీ సత్య సాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు కోళ్లకుంట అంజినప్ప

విశాలాంధ్ర - హిందూపురం : వడ్డేర సామాజిక వర్గానికి చెందిన తనకు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడి గా నియమించడం చాలా సంతోషంగా ఉందనివరన్నారు. వారు మాట్లాడుతూ, జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చేనాయుడుకు, హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ కి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో అరాచక పాలనా అంతం అందించడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని, మే 13న రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఎన్నోకోబోతున్నరన్నారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ గెలుపుకు సైనికుల్లా పని చేయండి..

విశాలాంధ్ర-ఉరవకొండ : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉరవకొండ నియోజక వర్గంలో టీడీపీ గెలుపుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికల్లా పనిచేసే ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్న అంబికా లక్ష్మీ నారాయణను గెలిపించాల్సిన అవ సరం ఎంతైనా ఉందని ఉరవకొండ టిడిపి అభ్యర్థి పయ్యావుల కేశవ్ అన్నారు. సోమవారం ఉరవకొండ మండలం పెద్ద కౌకుంట్ల గ్రామంలో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల కూటమి కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి పార్టీ యొక్క అరాచక పాలనను నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి చేస్తున్న అవినీతి అక్రమాలును విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల న్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడమే కాకుండా పేదలందరికీ కూడా సంక్షేమ పథకాలు అందుతాయని ప్రజలకు తెలిపారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని వైసీపీ నాయకులు చేస్తున్న ప్రచారాన్ని తిప్పి కొట్టాలన్నారు. పేదలందరికీ కూడా సంక్షేమ పథకాలు అందాలన్న ఉద్దేశంతోనే కేంద్రంలో బిజెపి పార్టీతో టిడిపి పార్టీ పొత్తు పెట్టుకోవడం జరిగిందన్నారు. కేంద్రంలో బిజెపి దాదాపు నాలుగు వందల సీట్లతో గెలవబోతోందని రాష్ట్రంలో కూడా చంద్రబాబు గెలిస్తే డబుల్ ఇంజన్ సర్కార్లో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో టిడిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేశామన్నారు. ఆసుపత్రులు, రోడ్లు, హంద్రీనీవా కాలు ద్వారా చెరువులకు నీరు, జి బిసి కి నీరు 18వేలు ఇండ్ల నిర్మాణానికి నిధులు మంజూరు, 3వేలు ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు. టిడిపి పార్టీ అధికారంలోకి వస్తే వాలంటీర్లకు పదివేల రూపాయలు గౌరవ వేతనాన్ని ఇవ్వనున్నామని వాలంటీర్లు అందరు కూడా ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలన్నారు. నియోజవర్గంలో విశ్వేశ్వర్ రెడ్డి మాయమాటలు నమ్మి ఎవరు నష్టపోవద్దన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తర్వాత అధికారులతో నకిలీ పట్టాలను మంజూరు చేయించాడని వారు త్వరలోనే మూల్యం చెల్లించుకుంటున్నారన్నారు కార్యక్రమంలో బిజెపి,, జనసేన పార్టీలకు చెందిన నాయకులతో పాటు టిడిపి పార్టీకి చెందిన మండల స్థాయి నాయకులు కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

డీఎస్పీ కుటుంబానికి కార్పస్ ఫండ్ అందజేత

విశాలాంధ్ర-పుట్టపర్తి : శ్రీసత్యసాయి జిల్లా దిశా డి.ఎస్.పిగా విధులు నిర్వహిస్తున్న కె.వి.ఎన్ వరప్రసాద్ 2023 డిసెంబర్ 14వ తేదీన గుండె పోటుతో మృతి చెందారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఎస్పి ఛాంబర్ నందు వారి కుమారుడు సూర్యతేజ మరియు కుటుంబ సభ్యులకు ,జిల్లా ఎస్పీ ఎస్పీ.మాధవ్ రెడ్డి కార్పస్ ఫండ్ కింద రూ.1,00000 ల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, మృతుడి కుటుంబానికి రావలసిన ఇతర ఆర్థిక సహాయాన్ని త్వరలోనే అందిస్తామని తెలియజేశారు. అదేవిధంగా వారికి పోలీస్ శాఖ ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ,ఏఓ సుజాత, సూపర్డెంట్ సరస్వతి, ట్రెజరర్ షౌఖత్ వలి, సిబ్బంది పాల్గొన్నారు.

చెరువు వేలం గుత్తేదారులను రద్దు చేయండి..

విశాలాంధ్ర-సోమందేపల్లి: మేజర్ పంచాయతీ పరిధిలోని పెద్ద చెరువు చేపల వేలం సమయం గత నెలరోజులు కిందే ముగిసి పోయిందని అయినా కూడా గుత్తిందారులు నిబంధనలకు విరుద్ధంగా చేపల పడుతూ పంచాయతీ ఆదాయానికి గండి కొడుతున్నారని వేలం దారులు చేపల పట్టకుండా నోటీసు జారీ చేయాలని కోరుతూ సోమవారం సీపీఐ మండల కార్యదర్శి బాలస్వామి ఆధ్వర్యంలో మేజర్ పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయి నగర్ చాంద్ బాష, ఆంజ నేయులు, బాబయ్య, గంగయ్య, శివానంద, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

మాజీ సింగల్ విండో డైరెక్టర్‌కు పరామర్శ..

విశాలాంధ్ర-గోరంట్ల: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కో ఆప్షన్ సభ్యులు పార్లమెంట్ మైనార్టీ సహాయ కార్యదర్శి అజ్మతుల్లా తండ్రి మాజీ సింగిల్ విండో డైరెక్టర్ రహంతుల్లా అనారోగ్యానికి గురి అయి మంచాన పడ్డారు. విషయం తెలుసు కున్న మాజీ ఎంపీటీసీ నిమ్మల యువ శేఖర్ ఆధ్వర్యంలో టిడిపి నాయ కులు, కార్యకర్తలు వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు, నిమ్మల యువశేఖర్‌తో పాటు వార్డు సభ్యులు నాగరాజు, రుషబ దేవుడు, సాదిక్, హెూటల్ చాంద్ బాష, బాబావలి, బాబా, షఫీఉల్లా, బాబుల్లా, జయ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా జిల్లా అగ్నిమాపక అధికారి వి.శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా సహాయ అగ్నిమాపకాధికారి కె పి లింగమయ్య ఆధ్వర్యంలో సోమవారం టవర్ క్లాక్, రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్, కోర్టు రోడ్డు ప్రాంతాల్లో అగ్నిమాపక నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రజలకు కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఫైర్ సిబ్బందితో పలు కూడలిలో డెమో ద్వారా నీటి విన్యాసాన్ని చేశారు. అగ్నిమాపక సిబ్బంది వెంకట రామయ్య, వెంకటేశు లు, రవికుమార్ నాయక్, వీరేష్ గౌడ్, శ్రావణ్ కుమార్, పి. శ్రీనివాస్ నాయుడు, అంకిరెడ్డి, తిరుపాల్, నరేష్, శివతేజ పాల్గొన్నారు.

9 మంది వలంటీర్లు రాజీనామా..

విశాలాంధ్ర-తలుపుల: స్థానిక మేజర్ పంచాయతీలో ఎంపీపీ రఫీ నాయక్ ఆధ్వర్యంలో తొమ్మిది మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా స్థానిక ఎంపీడీవోకు రాజీనామా పత్రం అందజేశారు. సందర్భంగా మీరు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా వాలంటరీ రాజీనామా చేసి తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు.